ఎమ్మెల్యేను కలిసిన బస్తీ సంక్షేమ సంఘం కమిటీ

బర్కత్‌పుర, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): వీరన్నగుట్టబస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను శనివారం కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాచిగూడ డివిజన్ వీరన్నగుట్టలో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వీరన్నగుట్టలో కమ్యూనిటీహాల్ పునర్నిర్మాణం, సీసీరోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. బస్తీలో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. బస్తీ అభివృద్ధి కోసం నూతన కమిటీ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్ష, కార్యదర్శులు బీ.నర్సింగ్‌రావు, పి.గోవర్ధన్, చైర్మన్ కె.రవికుమార్, ఉపాధ్యక్షులు గజ్జెల వీరేష్, టి.వినోద్‌కుమార్, సలహాదారులు ఇ.సత్యనారాయణ, నాయకులు ఎస్.దినేష్‌బాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అమృత, జీహెచ్ఎంసీ అధికారులు

నల్లకుంట, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): నల్లకుంట డివిజన్‌లో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ నరేందర్‌తో కలిసి కార్పొరేటర్ యాకర అమృత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుధాదేవికి నివాళులర్పించిన మండలి బుద్ధప్రసాద్


సుధాదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నల్లకుంట : ఇటీవల మృతిచెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు 14వ రోజు కార్యక్రమానికి నల్లకుంటలోని వంశీ రామరాజు నివాసానికి మాజీమంత్రి, ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం హాజరై సుధాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భరంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ రచయిత్రి స్థాయిలో ఎన్నో రచనలు చేయడమే కాకుండా వంశీ ఇంటర్నేషనల్ సంస్థకు 55 సంవత్సరాలుగా అధ్యక్షురాలిగా ఉంటూ అనేక కార్యక్రమాల రూపకల్పన చేసిన వారు సుధాదేవి రామరాజు అని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ రామరాజు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.


బర్కత్‌పుర చమాన్ వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు

సాయిఈశ్వర్‌చారి ఆత్మహత్యకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి : బీజేపీ నేతలు

బర్కత్‌పుర, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సాయిఈశ్వర్‌చారి ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్‌లు అన్నారు. శనివారం బర్కత్‌పుర చమాన్ వద్ద సాయిఈశ్వర్‌చారి మృతికి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఆత్మహత్యలు చేసుకోవద్దని 42శాతం రిజర్వేషన్లను సాధించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, పి.ప్రసాద్, శ్యామ్‌రాజ్, ఏ.సూర్యప్రకాష్‌సింగ్, నాగభూషణంచారి, కన్నా, క్షీరసాగర్, అరవింద్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

సాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యమబిడ్డ సాయిఈశ్వర్‌చారికి నిరుద్యోగ విద్యార్థులు నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నిరుద్యోగ విద్యార్థులు సలీమ్, లక్ష్మీకాంత్, మధుసూదన్ మాట్లాడుతూ ఎవ్వరూ కూడా ఆత్మబలిదానం చేసుకోవద్దని హక్కుల కోసం నిలబడి పోరాడాలని కోరారు. సాయి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, నరేష్, శ్రీను, వీరేష్, సాయిపవన్, గోవర్ధన్, సంపత్, వెంకటేష్ పాల్గొన్నారు.

దంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం


విద్యార్థినులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వరరావు

ముషీరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : దంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గాంధీ ఆస్పత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్, డాక్టర్ రావుస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఓ.నాగేశ్వరరావు సూచించారు. శనివారం భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో డాక్టర్ రావుస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దంత సమస్యలు ఉంటే నిర్ల క్ష్యం చేయకుండా డాక్టర్లకు సంప్రదించాలని సూచించారు. ఎప్పటికప్పుడు దంతాలను పరీక్షించుకోవాలని, దంత సమస్యలు దీర్ఘకాలంగా ఉంటే నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవరాజ్, అశోక్ పాల్గొన్నారు.

అందుబాటులోకి డివిజన్‌లోని పార్కులు

● కార్పొరేటర్ పావని


మాట్లాడుతున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని పలు పార్కులు అభివృద్ధిపనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ తెలిపారు. కార్పొరేటర్ డివిజన్‌లోని పీఅండ్‌టీకాలనీ పార్కు(సురభి పార్కు), కెనరా బ్యాంకు పార్కులను జీహెచ్ఎంసీ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రకాంత్, మేనేజర్ ధీరజ్ వారి సిబ్బందితో కలిసి శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.6లక్షల అంచనావ్యయంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో ఈ పార్కుల అభివృద్ధి జరుగుతుందని త్వరలో అందుబాటులో వస్తాయన్నారు. బీజేపీ నేతలు వినయ్‌కుమార్, ఆనంద్‌రావు, కాలనీవాసులు కళావతి, రాజేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంగీత, సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహించాలి


గజల్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పేరి నాగేశ్వరరావు

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సంగీత సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహించాలని ప్రముఖ గజల్ గాయకుడు గజల్‌శ్రీనివాస్ అన్నారు. శ్రీద్యుతి మ్యూజికల్ అకాడమీ వారు ఇషాన్ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్ సౌజన్యంతో శనివారం త్యాగరాయగానసభలో ప్రఖ్యాత గానగంధర్వుడు పద్మశ్రీ డా. ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 12గంటల నిరంతర సంగీత కార్యక్రమం జరిగింది. సన్మానం అందుకున్న గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేరొందిన నిష్ణాతులైన గాయనీ గాయకులతో పేరి నాగేశ్వరరావు బృందం ఈ కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. కందాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


అంబర్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, శంభుల శ్రీకాంత్‌గౌడ్


అంబర్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు


భోలక్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, వై.శ్రీనివారావు తదితరులు


అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, నాయకులు ఎర్రం శేఖర్

అంబేడ్కర్‌కు నివాళి


ముషీరాబాద్ వినోద్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తదితరులు

జోన్‌బృందం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ఎమ్మెల్యేలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ బస్తీలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయంలో లైబ్రరీ కార్యదర్శి పొట్లూరు పద్మజ, ఉద్యోగులు సుబ్బలక్ష్మి, సీతామహాలక్ష్మి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.


చెన్నారెడ్డినగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్


ముషీరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ తదితరులు


చిక్కడపల్లిలోని కేంద్ర గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లైబ్రరీ కార్యదర్శి పొట్లూరు పద్మజ, సిబ్బంది


కృష్ణానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా అత్తలూరి విజయలక్ష్మి సాహితీ స్వర్ణోత్సవం


అత్తలూరి విజయలక్ష్మిని సన్మానిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కథా, నవలా, నాటక రచయిత్రి, స్వర్ణోత్సవ సాహితీ విద్వన్మణి అత్తలూరి విజయలక్ష్మి సాహితీ స్వర్ణోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాహితీ సామ్రాజ్ఞి బిరుదును ప్రదానం చేశారు. వంశీ ఆర్ట్ థియేటర్స్, లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కోలాహలంగా, అట్టహాసంగా జరిగింది. సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంస్కృత, తెలుగు అకాడమీ చైర్మన్ శరత్‌చంద్ర మాట్లాడుతూ సాహిత్యంలో కృషి చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహిళా రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి అన్నారు. ఆమె సాహితీ స్వర్ణోత్సవం జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి కథలు, నవలలు, రేడియో, టీవీ నాటకాలు ఎంతో అద్భుతంగా రాశారన్నారు. అనంతరం వంశీ రామరాజు మాట్లాడారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం వి రామిరెడ్డి, ప్రముఖ సినీ దర్శకుడు డా. వి ఎన్ ఆదిత్య, సంగీతనాటక అకాడమీ పురస్కారగ్రహీత డా.దీర్ఘాసి విజయభాస్కర్, రంగస్థల నటులు రామకోటేశ్వరరావు, శైలజ సుంకరపల్లి, సరస్వతి, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, దుర్గ, కామేశ్వరి, సుధామ, నాగమణి, నాగలక్ష్మి, కృష్ణకుమారి, కస్తూరి, జానకి, చెన్నయ్య, విహారి, భానుమతి, ఉమాదేవి, మణి, రేణుక, సర్వమంగళగౌరి, జివిఎస్ లక్ష్మి, బాలామూర్తి పాల్గొన్నారు.


ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న బస్తీవాసులు సుబ్బారావు తదితరులు

కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్ బస్తీలో కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేయాలని బస్తీవాసులు ఎంపీ మందడి అనిల్‌కుమార్‌యాదవ్‌ను శనివారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా బస్తీవాసులు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ వివేక్‌నగర్ బస్తీ ఏర్పడి ఇప్పటికి 45సంవత్సరాలు అయ్యిందన్నారు. ఇప్పటికి కూడా కమ్యూనిటీహాల్ లేకపోవడంతో బస్తీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కమ్యూనిటీహాల్ ఏర్పాటైతే బస్తీ దవాఖాన, మహిళా గ్రూప్‌ల సమావేశాలు, బస్తీ కార్యక్రమాలు జరిగేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీకి వివరించామని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీహాల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎంపీ తమకు హామీనిచ్చారన్నారు. ఎంపీని కలిసిన వారిలో బస్తీవాసులు కె. నర్సింగ్‌రావు, బి.వెంకటేష్, శివశంకర్, గౌతమ్‌సాయి, శ్రావణ్, అభిషేక్ కెన్నడీ ఉన్నారు.


జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లకు కేటాయించిన బడ్జెట్ నిధులతో బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు సమర్పించి పనులు ప్రారంభించాలని కోరుతూ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి

42శాతం రిజర్వేషన్ల సాధనకు 10న చలో ఢిల్లీ

● ఎంపీ ఆర్.కృష్ణయ్య


చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

రాంనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బాణాల అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్, బీసీ సంఘం నాయకులు గుజ్జ సత్యం పాల్గొన్నారు.


రాంనగర్‌లోని హరినగర్‌లో సూర్యమూర్తి శనివారం అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు, బీజేవైఎం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దాలి శివాజీ తదితరులు పాల్గొన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి

బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలి

● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్‌రావు

అంబర్‌పేట, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. అంబర్‌పేట డివిజన్ బీజేపీ కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు టి.నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారికి కల్పించడంలో పార్టీశ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, బీజేపీ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్, నాయకులు దాసోజు నాగభూషణంచారి, మైలారం రాజు, భిక్షపతి, నవీన్‌రెడ్డి, యశ్వంత్, ఆర్.కృష్ణముదిరాజ్, రాంచందర్‌గుప్తా, రాజునేత పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న నరసింహమూర్తి

భగవద్గీత పోటీలో త్రయాక్షకు ప్రథమ బహుమతి

అంబర్‌పేట : గీత జయంతి సందర్భంగా ఇటీవల నిర్వహించిన భగవద్గీత పోటీలో అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌లోని హైమావతి పాఠశాల విద్యార్థిని త్రయాక్షకు ప్రథమ బహుమతి లభించింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గుజరా తి విద్యామందిర్ పాఠశాలలో భగవద్గీత 6వ అధ్యాయం శ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో త్రయాక్ష భగవద్గీత శ్లోకాలను తప్పు పోకుండా పాడి ప్రథమ బహుమతి సా ధించింది. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షు డు నరసింహమూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతి ప్రదానం చేశారు. త్రయాక్షను ప్రిన్సిపాల్ నిరంజన్, ఉపాధ్యాయులు అభినందించారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు, గుండగోని భరత్‌గౌడ్, లంకెల దీపక్‌రెడ్డి, రమేష్‌రాం

కవాడిగూడ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ఆదివారం జరుగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మహాధర్నా ఏర్పాట్లను గౌతమ్‌రావు, మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి, సీనియర్ నాయకుడు సుభాష్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకెల దీపక్‌రెడ్డి, నాయకులు ఎం రమేష్‌రాం, జైపాల్‌రెడ్డి, పార్థసారథి, మేకల సారంగపాణి తదితరులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నయవంచనకు గురిచేసిందని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిర్వహించే మహాధర్నాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావుతో పాటు పార్టీలోని ముఖ్య నేతలు హాజరవుతారని అన్నారు. మహాధర్నాను విజయవంతం చేయడానికి మహంకాళి జిల్లా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, గడ్డం సతీష్, కిరణ్ పాల్గొన్నారు.

అయ్యప్ప మహాపడి పూజ సామగ్రి పంపిణీ


మహాపడిపూజ సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, వినోద్ ముదిరాజ్

రాంనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించేందుకు 25 సంవత్సరాలుగా పూజా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్‌కు చెందిన శ్రీహరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి 500 మందికి ఉచితంగా అయ్యప్ప మహాపడిపూజ సామగ్రిని అందజేశారని తెలిపారు. 108 సెట్ల మహాపడి పూజ సామగ్రిని పూజలకు సిద్ధంగా ఉంచారని తెలిపారు. సేవా సమితి అధ్యక్షుడు తలారి వినోద్‌కుమార్ ముదిరాజ్ గురుస్వామి మాట్లాడుతూ 25సంవత్సరాలుగా పడిపూజ సామగ్రిని భక్తులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు వి.సుధాకర్‌గుప్తా, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, డి.శివముదిరాజ్, శ్రీధర్‌చారి, వై.శ్రీనివాసరావు, శంకర్ ముదిరాజ్, వల్లాల శ్యామ్‌యాదవ్, నాయకులు రవియాదవ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ డిమాండ్ల సాధనకు నేడు చలో హైదరాబాద్

రాంనగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈనెల 7న ఉదయం 11గంటలకు ఎల్.బి.స్టేడియం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వరకు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లెదర్ ఆర్టిజన్స్ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, దానికి రూ.12వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, సొసైటీకి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో మాదిగ, మోచి, సమగర మోచి, డోర్, చామర్, మాదిగ ఉప కులాలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ములుగు రాజు, కోశాధికారి బెజ్జంకి రాంబాబు, సంయుక్త కార్యదర్శి ఓంప్రకాష్, దేవర నోమరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

అంబర్‌పేట : బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 7న నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పార్టీ సెంట్రల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు నాగభూషణంచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన అంబర్‌పేటలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఇందిరాపార్కు వద్ద నిరసన ధర్నాకు కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్‌నగర్ మెయిన్‌రోడ్‌లోని శివశక్తి వైన్స్ వద్ద శనివారం మధ్యాహ్నం 60 సంవత్సరాల వ్యక్తి ఫుట్‌పాత్‌పై అపస్మారకస్థితిలో పడి ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని 108 సిబ్బందిని రప్పించగా వారు పరిశీలించి ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. అతడిని ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మౌనిక తెలిపారు.

పీఎస్‌కు చేరిన ఇరుగుపొరుగు నివాసుల గొడవ

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఇరుగుపొరుగు ఇంటివారి గొడవ పోలీస్‌స్టేషన్‌కు చేరింది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. చిక్కడపల్లి బాపునగర్‌లో నివాసం ఉండే మల్లేష్, శ్రీనివాస్‌లు ఇరుగుపొరుగు వారు. ఈ క్రమంలో మల్లేష్ తన ఇంటి పక్కన గోడను నిర్మాణం చేశాడు. గోడను నిర్మాణం చేయడం వల్ల తమకు రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతుందని ప్రశ్నిస్తే పట్టించుకోవడంలేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ శ్రీనివాస్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శనివారం చిక్కడపల్లి పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు బాపునగర్‌కు చేరుకుని గోడ నిర్మాణాన్ని ఆపివేశారు. గోడ నిర్మాణం సబబు కాదని పేర్కొంటూ మున్సిపల్ అధికారులు మల్లేష్‌కు నోటీసులు ఇచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు విషయం పరిశీలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. అయితే తన స్థలం చట్టబద్ధంగా ఉందని తన స్థలంలో గోడ నిర్మించుకున్నానని సిటీసివిల్ కోర్టు స్టే ఆర్డర్ కూడా ఉందని కేసు పెండింగ్‌లో ఉందని మల్లేష్ పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి వివరించినట్లు తెలిసింది.